విజయనగరం పార్వతీపురం మన్యం

25

వార్త

# కొత్తవలస, తెర్లాం జడ్పీటీసి స్థానాలకు సిరిసహస్ర నామినేషన్

## చిన్న శ్రీనుగారి కుమార్తెకు అండగా కూటమి నేతలు -తండ్రి అడుగుజాడల్లో ప్రజాసేవ చేస్తానని వెల్లడి



విజయనగరం, అక్టోబర్ 23 ప్రభాతవార్త:

మాజీ జడ్పీ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె మజ్జి సిరిసహస్ర కొత్తవలస మండలం, తెర్లాం మండలం జడ్పీటిసి స్థానాలకు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన, ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, టీడీపీ నేత తెంటు లక్ష్మీ నాయుడుల ఆధ్వర్యంలో ఆమె తన నామినేషన్లను అధికారులకు అందజేశారు. రెండు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి ఆమెకు సంఘీభావం తెలిపారు.

**కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటా: సిరిసహస్ర**

నామినేషన్ అనంతరం సిరిసహస్ర మాట్లాడుతూ, తన తండ్రి చిన్న శ్రీను చూపిన బాటలో నడుస్తూ ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. ఎప్పటిలాగే కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**స్థానిక ఎన్నికల్లో విజయం ఖాయం: ఎమ్మెల్యే బేబీనాయన**

బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయదుందుభి మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తమ నియోజకవర్గం నుంచి చిన్న శ్రీను కుమార్తె సిరిసహస్ర పోటీ చేయడం అభినందనీయమన్నారు. గడిచిన రెండున్నరేళ్లలో కూటమి ప్రభుత్వం సాధించిన అభివృద్ధే స్థానిక ఎన్నికల్లో విజయానికి సోపానమవుతుందని పేర్కొన్నారు. కూటమి నాయకులంతా సమష్టిగా పనిచేసి జడ్పీ ఎన్నికల్లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధిస్తామని చెప్పారు.

**చంద్రబాబు, లోకేష్ ఆశీస్సులతో బరిలోకి: చిన్న శ్రీను**

మాజీ జడ్పీ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) మాట్లాడుతూ, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ ఆశీస్సులతో తన కుమార్తె జడ్పిటిసిగా పోటీ చేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రతి గడపకూ తీసుకెళ్తామన్నారు. ఇప్పటికే అన్నిచోట్లా ప్రజలు కూటమి ప్రభుత్వానికి బ్రహ్మరథం పడుతున్నారని, స్థానిక ఎన్నికల్లోనూ విజయఢంకా మోగించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ప్రదీప్ నాయుడు,కొత్తవలస, తెర్లాం మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్.కోట ఎంపీపీ రేసులో ముగ్గురు?

## ఎస్టీ రిజర్వేషన్‌లో గట్టి పోటీ..





శృంగవరపుకోట,అక్టోబర్23, ప్రభాతవార్త

ఎస్.కోట ఎంపీపీ రేసులో ముగ్గురు మహిళలు గట్టి పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. ముషిడిపల్లి పంచాయతీ చీడిపాలెం గ్రామానికి చెందిన పట్టబోయిన యశోదరా దేవికి టీడీపీ పార్టీ నుండి ఎంపీపీగా పక్కగా లైన్ క్లియర్ చేసినట్లు సమాచారం.ఈమె ముషిడిపల్లి సెగ్మెంట్ నుండి ఎంపీటీసీ స్థానానికి పోటిలో నిలుచుంది. అలాగే అదే పంచాయతీ బందవలస గ్రామానికి చెందిన సొలుబొంగు దారప్ప వైసీపీ పార్టీ నుండి ఎంపీపీగా బరిలో ఉన్నట్లు తెలుస్తోంది.ఈమె కూడా ముషిడిపల్లి సెగ్మెంట్ నుండి ఎంపీటీసీగా పోటికి దిగింది.ఇక మరోక ఇండిపెండెంట్‌గా ఎంపీపీ రేసులో మాజీ ఎంపీపీ ఒంటి అప్పారావు సతీమణి మాజీ సర్పంచ్ ఒంటి చిన్నాలమ్మ ఉన్నట్లు సమాచారం.ఈమె కిల్తంపాలెం సెగ్మెంట్ నుండి ఎంపీటీసీగా పోటిలో ఉంది.ఈమెతో పాటు మరి కొందరు ఇండిపెండెంట్‌లుగా ఎంపీటీసీ స్థానాలకు పోటీకి దిగినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్, సీపీఎం పార్టీల నుండి కూడా ఎంపీటీసీల స్థానాలకు నామినేషన్లు వేశారు.అలాగే టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థిగా దోకుల సునీత,వైసీపీ అభ్యర్థిగా పినిశెట్టి నాగమణి, కాంగ్రెస్ అభ్యర్థిగా గడి విజయ పోటీలో ఉన్నట్లు తెలుస్తోంది.

# చివరి రోజు 41 నామినేషన్లు

బాడంగి, ప్రభాతవార్త

మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. చివరి రోజు 41 నామినేషన్లు దాఖలు కాగా, మూడు రోజుల్లో మొత్తం 60 నామినేషన్లు నమోదయ్యాయి. పోలీసుల పటిష్ఠ భద్రత నడుమ నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.మొత్తం నామినేషన్లలో తెలుగుదేశం పార్టీ తరఫున 28, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున 26, జనసేన తరఫున రెండు, కాంగ్రెస్ తరఫున ఒకటి, స్వతంత్ర అభ్యర్థులుగా మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. తొలి రోజు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. రెండో రోజు 19, చివరి రోజు 41 నామినేషన్లు నమోదయ్యాయి. బాడంగి ఎస్ఐ పి. సూర్యకుమారి ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు నిర్వహించారు. బొబ్బిలి డీఎస్పీ ఆర్. గోవిందరావు నామినేషన్ కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల అధికారి ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని గొల్లాది, గజరాయునివలస, డొంకినవలస, కోడూరు-1, కోడూరు-2, వాడాడ, రేజేరు, కోటిపల్లి, బొత్సవానివలస, పాల్తేరు, బాడంగి, గూడెపువలస, ముగడ, వీరసాగరం ఎంపీటీసీ స్థానాలకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.

# ప్రశాంతంగా ముగిసిన నామినేషన్ల ప్రక్రియ



మక్కువ అక్టోబర్ 23 ప్రభాతవార్త

ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం సాయంత్రం తో ముగిసింది. అయితే ముగిసే సమయానికి మొత్తం 89 నామినేషన్లు స్వీకరించినట్లు ఎంపీడీవో ఫణి భూషణ్, రిటర్నింగ్ అధికారి జి శ్రీనివాసరావులు తెలిపారు. మండలంలో మొత్తం 14 ఎంపీటీసీ సెగ్మెంట్లకు గాను 89 నామినేషన్లు వచ్చినట్లు ఆయన తెలిపారు. బీఎస్పీ నుండి 13 జేఎస్పి నుండి 10 టిడి పార్టీ నుండి 29 వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి 30 ఇండిపెండెంట్ అభ్యర్థులు 7 గురు నామినేషన్లు వేసినట్లు అన్నారు. ప్రధాన పార్టీలైన వైఎస్ఆర్సిపి నుండి జడ్పిటిసి అభ్యర్థిగా మర్రి పారమ్మ, తెలుగుదేశం పార్టీ నుండి జడ్పిటిసి అభ్యర్థిగా సీతమ్మలు నామినేషన్ దాఖలు చేశారు.

# స్ట్రాంగ్ రూంలు వద్ద గట్టిబందోబస్త్ ఉండాలి : సబ్ కలక్టర్

సాలూరు అక్టోబర్ 23 ప్రభాతవార్త



సాలూరు పట్టణ ప్రభుత్వ డిగ్రీకాలేజీ వద్ద స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణలో భాగంగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలు శుక్రవారం జిల్లా సబ్ కలెక్టర్ సచిన్ రహన్ పరిశీలించారు. జరగబోవు ఎలక్షన్ల ముందు ఇంకా ఎన్నికలరోజు అలాగే అయిన తరువాత స్ట్రాంగ్ రూంలు గట్టిభద్రత ఉండేటట్లు చూడాలని సూచించారు. అంతేకాకుండా ఇక్కడ సిసి కెమెరాలు ఏర్పాటుతో నిరంతర పర్యవేక్షణ ఉండేట్లు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.అలాగే ఎన్నికల కౌంటింగ్ పారదర్శకంగా జరిగేటట్లు భద్రతా ఏర్పాట్లు కచ్చితంగా ఉండాలని సబ్ కలక్టర్ అధికారులను ఆదేశించారు.ఎమ్మార్వో ఎం. సురేష్,ఎంపీడీవో గొల్లపల్లి పార్వతి,డీఈ బీవి ప్రసాద్,ఏఇ అలేక్ కుమార్,టౌన్ సీఐ అప్పలనాయుడు,రూరల్ ఎస్ఐ రవీంద్రరాజు ఇంకా ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఓటర్లుతో మూడు సెగ్మెంట్‌లకు నామినేషన్ వేయించిన -చింతల



రామభద్రపురం, అక్టోబరు 23, ప్రభాత వార్త

రామభద్రపురం మండలం కేంద్రంలోఎంపీటీసీ సిగ్మెంట్కు చింతల రామకృష్ణ ఆధ్వర్యంలోభారీ ఊరేగింపు మధ్య నామినేషన్ వేశారు. వేలాదిమంది టీడీపీ కార్యకర్తలు, అనుచరులతో కలిపి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి నుంచి నామినేషన్ కౌంటింగ్ కేంద్రం వరకు మందుగుండు సామగ్రి, డప్పు వాయిద్యాలతో నామినేషన్ వేయడానికి వచ్చారు. ఈ కార్యక్రమంలో చింతల రామకృష్ణ బలపరిచిన ముగ్గురు ఎంపీటీసీ కు మద్దతుగా ర్యాలీగా వచ్చారునామినేషన్ వేశారు.టిడిపి పార్టీ కంచుకోటగా ఓటర్లు అందరు చింతల రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ ని బలోపేతం భావించుచున్నారు అని ఓటర్లు అందరు అతి విశ్వాసం తో మూడు సెగ్మెంట్ లకు నామినేషన్ వేశారు.

# 524 మంది పై బైండోవర్ కేసు - ఎస్ ఐ జ్ఞానప్రసాద్ రావు

రామభద్రపురం,అక్టోబర్ 23, ప్రభాత వార్త




రామభద్రపురం మండలంలో ఎన్నికలు నేపథ్యంలో గుర్తింపబడినా సమస్యాత్మక, అతిసమస్యాత్మక గ్రామాల్లో 524 గ్రామాల్లో మందిపై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు రామభద్రపురం ఎస్ ఐ జ్ఞానప్రసాద్ రావు తెలిపారు. అతి సమస్యాత్మక గ్రామాలుగా రొంపిల్లి, కొట్టక్కి, కొండకెంగువ, ఆరికతోట, రామభద్రపురం, సమస్యాత్మక గ్రామాలుగా ఎస్ సీతారాంపురం, తారపురం, కోటసీర్లం, పాతరేగ,నాయుడువలస, గ్రామాలు ఉన్నాయి అని అన్నారు.అతిసమస్య గ్రామాల్లో ఎక్కువ బందోబస్తు ఏర్పాట్లు చేసి ఎన్నికలు సజావుగా సాగేటట్టు చేస్తాం అన్నారు.

# ఎల్.కోటలో ముగిసిన నామినేషన్ల పర్వం.. మొత్తం 81 నామినేషన్లు

## చివరి రోజు ఒక్కరోజే 33 నామినేషన్లు దాఖలు

లక్కవరపుకోట, అక్టోబర్ 23 ప్రభాత వార్త



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో లక్కవరపుకోట మండలంలో నామినేషన్ల దాఖలు ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. చివరి రోజు ఒక్కరోజే 33 నామినేషన్లు దాఖలయ్యాయి. దీంతో మూడు రోజుల్లో మండలంలో మొత్తం 81 నామినేషన్లు నమోదయ్యాయి. పార్టీల వారీగా నామినేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ నుంచి 37, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి 33, జనసేన పార్టీ నుంచి 4, బీజేపీ నుంచి 3, బీఎస్పీ నుంచి 1, స్వతంత్ర అభ్యర్థులుగా 3 నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తంగా టీడీపీ నుంచి అత్యధికంగా 37 నామినేషన్లు దాఖలు కాగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి 33 నామినేషన్లు వచ్చాయి. నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో తదుపరి ఎన్నికల ఘట్టాలపై రాజకీయ పార్టీలు, అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ అనంతరం ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులపై స్పష్టత రానుంది.ఈ నామినేషన్ ల స్వీకరన లో ఎంపీడీఓ అల్లు భాస్కర్ రావు తహసీల్దార్ జె రామకృష్ణ ఇతర అధికారులు పాల్గొనగా ఎస్ ఐ జె రామకృష్ణ పటిష్టబందోబస్త్ ఏర్పాటు చేయడం వలన నామినేషన్ ల పర్వం ప్రశాంతం గా ముగిసింది.

# బొత్స, కిమిడి కోడళ్ల మధ్యే పోటీ

## రసవత్తరం కానున్న గరివిడి జెడ్పిటిసి ఎన్నిక




గరివిడి, అక్టోబర్ 23, ప్రభాత వార్త

గరివిడి మండల జెడ్పిటిసి ఎన్నిక రసవత్తరం కానుంది. ప్రధాన పక్షాల అభ్యర్థులు మామయ్య లు ఇరువురూ రాజకీయ ఉద్దండులు కావడంతో ఇక్కడ పోరు హోరా హోరీగా సాగే అవకాశం ఏర్పడింది. శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ కోడలు బొత్స పూజిత, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట రావు కోడలు కిమిడి సంధ్య లు గరివిడి జెడ్పిటిసి బరిలో నిలిచారు. టిడిపి అభ్యర్థి గా సంధ్య, వైకాపా అభ్యర్థి గా పూజిత ఎన్నికల గోదాలో తొలిసారిగా నిలబడ్డారు. గరివిడి జెడ్పిటిసి ఎన్నిక ఇరువురు నేతలకు ప్రతిష్టాత్మకం కానుంది. బొత్స సత్యనారాయణ ,కిమిడి కళా వెంకట రావు లు ఇరువురు తమ తమ కోడళ్లు ని ఎన్నికల రణరంగంలో నిలిపి తమ పట్టు నిలుపుకొనే క్రమంలో ముందుకు సాగుతున్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ గిరి లక్ష్యంగా వారు జెడ్పిటిసి లను గెలిపించుకునేందుకు తమ తమ కొడళ్లను ఎన్నికల గోదాలో నిలిపారని తెలుస్తోంది. అలాగే మండలం లో ప్రాదేశిక సభ్యులు గెలుపు కి కిమిడి, బొత్స కుటుంబీకులు పోటీలో ఉంటే బలం చేకూరే అవకాశం ఉంటుందని వారు తమ కుటుంబీకులు ని ఎన్నికల గోదాలో నిపారని పేర్కొనవచ్చు. ఏ దెలా ఉన్నా గరివిడి జెడ్పిటిసి ఎన్నిక ప్రధాన పక్షాలకు సవాల్ గా నిలవగా,బొత్స ,కిమిడి లకు ప్రతిష్టాత్మకంగా మారింది. కోడళ్లను బరిలో దింపిన నేతలు ఏ మేరకు తమ బలాన్ని ప్రదర్శించి ,గెలుపు సొంతం చేసుకుంటారో నిరీక్షించాల్సిందే. ఓటరు మహాశయులు ఏ విదంగా అండగా నిలుస్తారో వేచి చూడాల్సిందే.

# జెడ్పీటీసీ అభ్యర్థిగా వీరేష్ చంద్ర దేవ్

కురుపాం,అక్టోబర్ 23. ప్రభాత వార్త.



కురుపాం మండల టీడీపీ జడ్పిటిసి అభ్యర్థిగా వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ నామినేషన్ పత్రాలను ఎన్నికలకు అధికారికి శుక్రవారం దాఖలు చేశారు. కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు తోయిక జగదీశ్వరి తో కలిసి జిల్లా పరిషత్ కార్యాలయంలో నామినేషన్ ఫారాలను సమర్పించారు. కురుపాం నుండి పెద్ద ఊరేగింపుగా బయలుదేరి జిల్లా పరిషత్ కార్యాలానికి చేరుకున్నారు. తమ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలే తమకు గెలుపు అని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ ప్రదీప్ దేవ్, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొని అభ్యర్థికి మద్దతు పలికారు.

# వేపాడ లో ప్రశాంతంగా ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

## మొత్తం 88 నామినేషన్లు దాఖలు



వేపాడ, అక్టోబర్ 23, ప్రభాతవార్త

వేపాడ మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. చివరి రోజైన శుక్రవారం తెలుగుదేశం పార్టీ నుంచి 10, జనసేన పార్టీ నుంచి 8, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి 13 నామినేషన్లు దాఖలయ్యాయి. కాగా మొదటి రోజున 13 నామినేషన్లు రెండో రోజున 44 నామినేషన్లు దాఖలైన విషయం తెలిసిందే. మూడు రోజులపాటు రాజకీయ పార్టీల నుండి మొత్తం 88 నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హిమగిరి పర్యవేక్షణలో, వల్లంపూడి ఎస్సై ఎస్. సుదర్శన్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించడంతో నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది .

# ప్రశాంత వాతావరణంలో ఎంపీటీసీ నామినేషన్ ప్రక్రియ

బలిజిపేట 23 అక్టోబర్ ప్రభాతవార్త



మండలం మండలంలో సుమారు 17 ఎంపీటీసీ స్థానాలకు మూడు రోజులు నామినేషన్ ప్రక్రియ జరి గాయి వీటికి వివిధ అభ్యర్థుల నుంచి 94 నామినేషన్లు దాఖలు అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి డాక్టర్ బి.వెంకటరమణ విలేకరుల సమావేశంలో తెలిపారు నేటితో నామినేషన్ దాఖలు ముగియడంతో చేసిన అభ్యర్థుల నుంచి బి ఫామ్ తెచ్చిన అభ్యర్థులకు ఆయా అభ్యర్థులకు గుర్తులు కేటాయించి మిగిలిన స్వతంత్ర అభ్యర్థులుగా గుర్తించి తిరస్కరించిన అప్లికేషన్ విడిచిపెట్టి మిగిలిన వాటిని గుర్తులు ఇచ్చే ప్రక్రియ మరి ఇచ్చిన గడువు ప్రకారం గుర్తుల ప్రకటించడం జరుగుతుందని అభ్యర్థులకు తెలియజేయడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారితో పాటు ఎన్నికల సిబ్బంది మరియు పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు పోలీస్ శాఖ వారు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి 144 సెక్షన్ అమలు చేస్తూ పటిష్ట బందోబత్తును ఏర్పాటు చేస్తూ ఎటువంటి అసంఘటిత చర్యలకు జరగకుండా భద్రత మరియు బాధ్యతతో నిర్వహిస్తున్న బలిజిపేట స్థానిక ఎస్సై రాజేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల నామినేషన్ల కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా అబ్జర్వర్, సబ్ కలెక్టర్

పాచిపెంట అక్టోబర్ 23 ప్రభాతవార్త



మండల పరిషత్ కార్యాలయం లో స్థానిక ఎంపిటిసి నామినేషన్లు కేంద్రమును శుక్రవారం జిల్లా ఎన్నికల అబ్జర్వర్ ఎస్.చిన రాముడు అలాగే పార్వతీపురం మన్యం జిల్లా సబ్ కలెక్టర్ సచిన్ అచ్యుత్ రాహార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాధాకృష్ణ, ఎంపీడీవో బివిజె పాత్రో తహసీల్దార్ రవి నామినేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# ముగిసిన నామినేషన్ల ఘట్టం..

## 140కు పైగా నామినేషన్లు దాఖలు..

శృంగవరపుకోట,అక్టోబర్23,ప్రభాతవార్త



ఎంపీటీసీ జడ్పీటీసీల నామినేషన్ల ఘట్టం శుక్రవారంతో ప్రశాంతంగా ముగిసింది.మండలంలో మొత్తం 22 ఎంపీటీసీల స్థానాలకు దాదాపు 140కు పైగా నామినేషన్లు దాఖలయ్యాయి. ఎస్.కోట మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 21,22,23తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించిన నామినేషన్ల ఘట్టంలో టీడీపీ,వైసీపీ, జనసేన, కాంగ్రెస్,సీపీఎం తదితర పార్టీల నుండి అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.చివరి రోజు ముఖ్యంగా టీడీపీ,వైసీపీ పార్టీలు పోటాపోటీగా నామినేషన్లు దాఖలు చేశారు. నిబంధనలు ప్రకారం ఉదయం 10.30గంటలకు ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ సాయంత్రం ఐదు గంటలకు ముగియనున్నప్పటికీ ముందుగా జారీ చేసిన టోకెన్లు వారిగా రాత్రి పది గంటలకు పైగా కొనసాగింది.సాయంత్రం ఆరు గంటలకు వచ్చిన సమాచారం మేరకు వివిధ పార్టీలు,ఇండిపెండెంట్ లు నుండి సుమారు 94నామినేషన్లను అభ్యర్థులు దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి ఎల్.రజనీ తెలిపారు.

# ఎంపీటీసీ స్థానాలకు 88 మంది అభ్యర్థులు పోటీ

## టీడీపీ నుంచి అత్యధికంగా 40 మంది నామినేషన్లు

దత్తిరాజేరు, అక్టోబర్ 23 ప్రభాతవార్త

మండలంలో ఎంపీటీసీ స్థానాలకు వివిధ రాజకీయ పార్టీల నుంచి పెద్ద సంఖ్యలో అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఇప్పటివరకు అందిన వివరాల ప్రకారం టీడీపీ నుంచి 40 మంది, వైఎస్సార్‌సీపీ నుంచి 34 మంది, జనసేన నుంచి 7, బీజేపీ నుంచి 5, ఇద్దరు స్వతంత్ర 2 అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మొత్తం 88 మంది అభ్యర్థులు బరిలో నిలిచినట్లు సమాచారం. ప్రధాన రాజకీయ పార్టీల నుంచి అభ్యర్థులు పోటీకి దిగడంతో మండలంలో స్థానిక ఎన్నికల సందడి నెలకొంది. ఆయా పార్టీల నాయకులు తమ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నారు. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ అనంతరం పోటీలో నిలిచే అభ్యర్థుల తుది సంఖ్యపై స్పష్టత రానుంది.

# ముగిసిన నామినేషన్ల ఘట్టం..

## 109 నామినేషన్లు దాఖలు..

కొత్తవలస,అక్టోబర్23,(ప్రభాతవార్త)

ఎంపీటీసీ, జడ్పీటీసీల నామినేషన్ల ఘట్టం శుక్రవారంతో ప్రశాంతంగా ముగిసింది.మండలంలో మొత్తం 20 ఎంపీటీసీల స్థానాలకు దాదాపు 109 కు పైగా నామినేషన్లు దాఖలయ్యాయి. కొత్తవలస మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 21,22,23తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించిన నామినేషన్ల ఘట్టంలో టీడీపీ,వైసీపీ,జనసేన, బిజెపి ,సీపీఎం తదితర పార్టీల నుండి అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.చివరి రోజు ముఖ్యంగా టీడీపీ,వైసీపీ పార్టీలు పోటాపోటీగా నామినేషన్లు దాఖలు చేశారు. నిబంధనలు ప్రకారం ఉదయం 10.30గంటలకు ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ సాయంత్రం ఐదు గంటలకు ముగియనున్నప్పటికీ ముందుగా జారీ చేసిన టోకెన్లు వారిగా రాత్రి పది గంటలకు పైగా కొనసాగింది.సాయంత్రం ఆరు గంటలకు వచ్చిన సమాచారం మేరకు వివిధ పార్టీలు,ఇండిపెండెంట్ లు నుండి సుమారు 109 నామినేషన్లను అభ్యర్థులు దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి తెలిపారు.

# ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి : ఎన్నికల జిల్లా అబ్జర్వర్

రామభద్రపురం, అక్టోబరు 23, ప్రభాతవార్త



రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని ఎన్నికల జిల్లా అబ్జర్వర్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం చివరిరోజైన నామినేషన్ పర్వాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి తప్పులకు ఆస్కారం లేకుండా సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు. అలాగే ఈ ఎన్నికల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు, సలహాలు అందించారు. ఇంత వరకు ఎన్ని నామినేషన్లు వచ్చాయి, ఎంత మంది సిబ్బందిని నియమించారన్న విషయంపై ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎల్.విష్ణును అడిగి తెలుసుకున్నారు. ఈ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే మండలంలో ఎన్ని పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. వాటి సౌకర్యాలపై కూడా ఆరా తీశారు. ఈ ఎన్నికలను ప్రశాంతంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రత్నం, త హ సీల్దార్ అజార ఫీజాన్ తదితరులు పాల్గొన్నారు.

# గరివిడిలో 20 ప్రాదేశికాలకు 136 నామినేషన్లు దాఖలు

## అట్టహాసంగా నామినేషన్లు..ముగిసిన నామినేషన్లు పర్వం



గరివిడి, అక్టోబర్ 23, ప్రభాతవార్త

గరివిడి లో ప్రాదేశిక ఎన్నికల నామినేషన్లు ఘట్టం ముగిసింది.నామినేషన్ లకు చివరి రోజైన శుక్రవారం ప్రధాన పక్షాల అభ్యర్థులు భారీ జనసమూహాలుతో అట్టహాసంగా నామినేషన్లు వేసి తమ బలాన్ని ప్రదర్శించుకున్నారు. గరివిడి మండలంలో 20 ప్రాదేశికాలకు గాను అన్ని పార్టీలు నుండి 136 నామినేషన్లు దాఖలు అయ్యాయి. కొండ పాలెం (గరివిడి) మేజర్ పంచాయితీ లో నాలుగు ప్రాదేశికాల్లో కొండ పాలెం 4 ప్రాదేశికం లో వైకాపా అభ్యర్థి గా బొంపల్లి వెంకట రావు, టిడిపి అభ్యర్థి గా గొట్టిముక్కల సత్తిరాజు, కొండ పాలెం 2 టిడిపి అభ్యర్థి గా శీరపు శ్రీను, కొండ పాలెం 3 టిడిపి అభ్యర్థి గా కలిశెట్టి రమణమ్మ నామినేషన్ లు దాఖాలు చేశారు.ఆయా నామినేషన్లు లో బొడ్డేపల్లి ప్రసన్న కుమార్ తదితర నాయకులు వారికి సంఘీభావం తెలిపారు. అలాగే మండలం లో టిడిపి నుండి 66, వైకాపా నుండి 60, జన సేన నుండి 7, బిజెపి నుండి 2, స్వతంత్ర అభ్యర్థిగా ఒకరు నామినేషన్ లు దాఖలు చేశారు. ఎన్నికల నామినేషన్లు ని ఎన్నికల అధికారి ఎం.లావణ్య స్వీకరించారు. ఎంపిడిఓ ఎం వి బి సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ చింత బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే నామినేషన్ లు కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఎల్.దామోదర రావు, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు పర్యవేశించారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా వారు సిబ్బందికి ఆదేశించారు. సి ఐ,గరివిడి ఎస్ ఐ లోకేశ్వర రావు ఇతర పోలీసు సిబ్బంది నామినేషన్ ల పర్వాన్ని సజావుగా నిర్వహణకు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# ముగిసిన పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ

## ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమణమూర్తి

సాలూరు అక్టోబర్ 23 ప్రభాతవార్త



సాలూరు మండల స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రధాన పార్టీలు ఇంకా ఇండిపెండెంట్ అభ్యర్థులతో సహా మొత్తం 85నామినేషన్లు ధాఖలు అయ్యాయని ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి రమణమూర్తి స్థానిక విలేకరులకు తెలిపారు. శుక్రవారం అయన చెప్పిన వివరాలు ప్రకారం మండల ప్రాదేశికాలకు తెలుగుదేశం పార్టీ నుంచి38 ఇంకా వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ36 నామినేషన్లు దాఖలు చేశారని చెప్పారు. అలాగే బీజేపీ 2 సీపీఎం2 ఇంకా స్వతంత్ర అభ్యర్థులుగా 7 మొత్తం 85నామినేషన్ల్ ధాఖలు అయినట్లు రిటర్నింగ్ అధికారి రమణమూర్తి స్పష్టం చేసారు ఎంపీడీవో గొల్లపల్లి పార్వతి, మండల ప్రజాపరిషత్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# శివడవలస గ్రామం నుంచి వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన 70 కుటుంబాలు



బొబ్బిలి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:

బొబ్బిలి నియోజకవర్గం, బొబ్బిలి మండలం, శివడవలస గ్రామానికి చెందిన 70 కుటుంబాలు గౌరవ శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన)సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది.ఎంపీటీసీ అభ్యర్థి చప్ప సత్యారావు శివడవలస గ్రామ టీడీపీ పెద్దలు చప్ప రామస్వామి నాయుడు, శంబంగి శ్రీను ఆధ్వర్యంలో 70 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.. గత ప్రభుత్వం హయాములో వైసీపీ వారు గెలుచుకున్న రెండు వార్డుల మెంబర్లు కూడా టీడీపీ పార్టీలో చేరడంతో గ్రామమంతా తెలుగుదేశం పార్టీతో, ఎమ్మెల్యే బేబీనాయనతో కలిసి పనిచేయడానికి నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివడవలస గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా నామినేషన్లు

## 14 ఎంపీటీసీలు సెగ్మెంట్లకుగాను 73 నామినేషన్ దాఖలు

పాచిపెంట, అక్టోబర్ 23, ప్రభాతవార్త



మండల కేంద్రమైన పాచిపెంట మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 21 నుండి 23 వరకు స్థానిక సంస్థలఎన్నికలో భాగంగా ఎంపీటీసీలు నామినేషన్‌లు ప్రక్రియ ప్రశాంతంగా ముగిశాయి. 14 ఎంపీటీసీలు సెగ్మెంట్లకు గాను 73 వీటిలో తెలుగుదేశం పార్టీ 32 వైఎస్ఆర్ పార్టీ 33 జనసేన 5 ఇండిపెండెంట్ 2 సిపిఐ ఎం ఒకటి చొప్పున దరఖాస్తు దాఖలు అయినట్లు రిటర్నింగ్ అధికారి వి రాధాకృష్ణ ఎంపీడీవో బివిజె పాత్రో తెలిపారు.